సంపుటి :02 సంచిక :60 పేజీలు :04

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

వెల ₹5



రిపోర్టర్లు కావలెను

అక్షర దర్బార్

నిత్యం నూతనంగా వెలువడుతూ.. అతి తక్కువ కాలంలోనే విశేష ప్రజాదరణ పొందిన 'అక్షర దర్బార్' తెలుగు దినపత్రికలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ సెంటర్లో పనిచేయుటకు అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.

ఖాళీలు : హనుమకొండ, వరంగల్, మడికొండ, మామూనూరు, ఎల్కతుర్తి, భూపాల్లిపల్లి, ములుగు, జనగామ, స్టేషన్ ఘన్ పూర్, వర్ధన్నపేట, మహబూబాబాద్, ఏటూరు నాగారం

వివరాలకు సంప్రదించండి :7680992278

శుక్రవారం 18, ఏప్రిల్ 2025



## మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

- బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
- ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం
- ఎర్రవెల్లిలోని నివాసంలో సమీక్షా సమావేశం


04

## ప్రజల వద్దకే అధికారులు



- పేదల కన్నీళ్లు తుడిచేందుకే భూ భారతి
- బీఆర్ఎస్ నేతలకు జ్ఞానోదయం కావడంలేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో రెవెన్యూ సదస్సు
- హాజరైన సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు

02



# శివ శివా!



- సొంత భూమిలో పగలు డంపింగ్.. రాత్రి షిప్టింగ్ !
- కుటుంబ సభ్యులతో కలిసి దందా..
- ఇతర ట్రాక్టర్ల యజమానులకు పంతులే నేతృత్వం
- ఒక్కో ట్రాక్టర్ కు నెలనెలా సుమారు రూ. 25 వేల మాముళ్లు !
- వ్యాపారం సాఫీగా సాగేందుకు అధికారులతో సెటిల్ మెంట్లు
- సంచలనం రేపుతున్న 'అక్షర దర్బార్' వరుస కథనాలు
- రంగంలోకి నిఘా వర్గాలు.. ఉన్నతాధికారులకు నివేదిక

02

### ఇసుక అక్రమ రవాణాలో మునిగితేలుతున్న ప్రభుత్వ టీచర్

ప్రభుత్వ ఉపాధ్యాయులు కొందరు తమ విధులు విస్మరించి రకరకాల బిజినెస్‌లల్లో బిజీగా ఉంటున్నారని ఇప్పటికే విమర్శలున్నాయి. చిట్టీలు నడపడం, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఆరితేరడంతోపాటు బిల్డర్ అవతారం ఎత్తారు. ఈక్రమం లోనే హన్మకొండ జిల్లాలోని ఓ ప్రభుత్వ టీచర్ ఏకంగా ఇసుక అక్రమ రవాణాలో మునిగి తేలుతున్నాడు. అంతేకాదు.. ఇసుక దందాలో మిగతా వ్యాపారులకు సైతం తానే నేతృత్వం వహిస్తున్నాడనే ఆరోపణలు వస్తున్నాయి. వ్యాపారం సాఫీగా సాగేందుకుగాను సంబంధిత అధికారులతో సార్ సెటిల్‌మెంట్లు చేస్తున్నట్లు సమాచారం. తన గ్రామంలో సమారు 25 ఇసుక తరలించే ట్రాక్టర్లు ఉండగా ఒక్కో ట్రాక్టర్ నుంచి పోలీసులకు నెలనెలా రూ.25 వేల వరకు మాముళ్ల రూపంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ముట్టజెప్పుతున్నట్లు తెలుస్తోంది. సొంత ట్రాక్టర్లతో భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం వేములపల్లి శివారు వాగు నుంచి యథేచ్ఛగా పగలు ఇసుకను తోడేస్తూ తన భూమిలోనే నిల్వ చేస్తూ.. రాత్రి వేళ కొనుగోలుదారులకు తరలిస్తున్నాడనే ఆరోపణలు వస్తున్నాయి. కుటుంబ సభ్యులతో ఈ దందా నడుపుతున్నట్లు సమాచారం. ఈ తతంగం అంతా తెలిసినప్పటికీ సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

- అక్షరదర్బార్, హనుమకొండ

### ఆదాయం కోసం

## ప్రాణాలతో చెలగాటం !

ఆర్టీసీ అధికారుల అనాలోచిత నిర్ణయం ప్రయాణికుల పాలిట శాపంగా మారే ప్రమాదం నెలకొంది. హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న మిల్క్ పార్లల్ వివాదాస్పదమవుతోంది. బస్సులు లోనికి ప్రవేశించే టర్నింగ్ వద్ద డేంజర్ జోన్‌లో నిర్మాణం ఏర్పాటు చేయడం ఏంటని ప్రయాణికులు మండిపడుతున్నారు. ప్రయాణికులు ఎవరైనా కొనుగోలు చేయాలంటే రోడ్డు క్రాస్ చేయాల్సిందే. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదాయం కోసం, అవగాహన లేమితో ఆర్టీసీ అధికారుల వ్యవహరిస్తున్నారని, కొత్త సమస్యను సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. - అక్షరదర్బార్, పరకాల

- ఆర్టీసీ అధికారుల అనాలోచిత నిర్ణయం
- పరకాల బస్టాండ్ ఆవరణలో నిర్మాణం వివాదాస్పదం
- బస్సులు లోనికి ప్రవేశించే టర్నింగ్ వద్ద మిల్క్ పార్లల్ ఏర్పాటు
- తీవ్రంగా మండిపడుతున్న ప్రయాణికులు
- డేంజర్ జోన్‌లో అనుమతి ఎలా ఇస్తారని ఆగ్రహం
- మరోచోటకు మార్చాలంటూ డిమాండ్

04

## పెట్టుబడి రూ.10,500 కోట్లు..



- హైదరాబాద్ లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఒప్పందం

02

## మద్యం మత్తులో హల్ చల్

- బ్లేడుతో పోలీసులపై దాడికి యత్నం
- వరంగల్ ఎంజీఎంలో ఘటన

04

# ప్రజల వద్దకే అధికారులు

- పేదల కన్నీళ్లు తుడిచేందుకే భూభారతి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో రెవెన్యూ సదస్సు
- హాజరైన సీతక్క, సురేఖ, ఎమ్మెల్యేలు

అక్షరదర్బార్, మలుగు: మరి కొద్ది రోజుల్లో గ్రామాలకు రెవెన్యూ అధికారులు రాబోతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పేదల కన్నీళ్లు తుడిచేందుకే భూభారతి తీసుకొచ్చామని వివరించారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా పొంగులేటి, మంత్రి సీతక్క సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూభారతి ద్వారా పార్ట్ బి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. తాము చెప్పిన




వారికి భూమి బదలాయించలేదని ఓ వీఆర్వోపై కోపంతో కేసీఆర్ 23 వేల మంది వీఆర్వో, వీఆర్ఏలను తొలగించి వ్యవస్థను రద్దు చేశారని, వారిని రోడ్డున వదిలేశారన్నారు. రాష్ట్రంలో 10, 954 రెవెన్యూ ఆఫీసర్ పోస్టులను నియమించాలని నిర్ణయించామని వివరించారు.

**వీధి రౌడీల్లా వ్యవహరించారు**

ప్రజలు రెండుసార్లు చెంప చెల్లుమనిపించినా బీఆర్ఎస్ నేతలు తాము ధరణి ద్వారా ఏం తప్పులు చేశామో గ్రహించలేకపోతున్నారని పొంగులేటి మండిపడ్డారు. భూభారతి బిల్లును తీసుకొస్తున్న సమయంలో అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు రౌడీల్లా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తన సొంత భూమి మరొకరి పేరుతో నమోదైతే ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఉండేదని, కానీ తాము తెచ్చిన భూభారతి చట్టం ప్రకారం అధికారులు ఎవరైనా తప్పు చేస్తే పైఅధికారికి దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పిస్తున్నామని ఆయన వివరించారు.



# శివశివా !



ఇసుక అక్రమ వ్యాపారుల నుంచి వసూళ్లు

- దందా
- కరీంనగర్ జిల్లాలోని మరో రెండు పోలీస్‌స్టేషన్లలోనూ ఇదే పరిస్థితి
- కలకలంరేపిన అక్షరదర్బార్ కథనం
- పోలీస్ నిఘా వర్గాల ఆరా..

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన పోలీసులే వ్యాపారులకు దన్నుగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. భూపాలపల్లి నియోజకవర్గంలోని పోతుగల్, వేములపల్లి, మొగుళ్లపల్లి శివారు వాగు నుంచి ఇసుక అక్రమ తరలింపు సందట్లో సడేమియాలా మొగుళ్లపల్లి మండలానికి పొరుగున గల హన్మకొండ జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్ ఆఫీసర్‌కు కాసుల పంట పండుతోంది. సదరు అధికారి తనకు దగ్గరగా ఉండే ఓ కానిస్టేబుల్‌ను ముందుపెట్టి అతడి ద్వారా ఒక్కో ఇసుక ట్రాక్టర్ నుంచి నెలకు రూ. 10 వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇసుక ట్రాక్టర్ల నుంచే నెలనెలా లక్షల్లో అదనపు ఆమ్‌దాన్ పొందుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా హన్మకొండ జిల్లాలోని మరో పోలీస్‌స్టేషన్‌తోపాటు కరీంనగర్ జిల్లాలోని మరో రెండు పోలీస్‌స్టేషన్లలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మొత్తంగా భూపాలపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్థికభారం తగ్గించాలనే ఓ ముఖ్య ప్రజాప్రతినిధి సదుద్దేశం ఇటు ఇసుక అక్రమ వ్యాపారులకు అటు పోలీసులకు బాగా కలిసి వచ్చిందనే టాక్ వినిపిస్తోంది.

- అక్షరదర్బార్, హనుమకొండ

02

అక్షర దర్బార్ 17 Apr 2025 - Page 1

- ఇసుక అక్రమ రవాణాలో మునిగితేలుతున్న ప్రభుత్వ టీచర్
- సొంత భూమిలో పగలు డంపింగ్.. రాత్రి షిఫ్టింగ్ !
- కుటుంబ సభ్యులతో కలిసి దందా..
- ఇతర ట్రాక్టర్ల యజమానులకు పంతులే నేతృత్వం
- ఒక్కో ట్రాక్టర్‌కు నెలనెలా సుమారు రూ. 25 వేల మాముళ్లు !
- వ్యాపారం సాఫీగా సాగేందుకు అధికారులతో సెటిల్‌మెంట్లు
- సంచలనం రేపుతున్న 'అక్షరదర్బార్' వరుస కథనాలు
- రంగంలోకి నిఘా వర్గాలు.. ఉన్నతాధికారులకు నివేదిక

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రభుత్వ ఉపాధ్యాయులు కొందరు తమ విధులు విస్మరించి రకరకాల బిజినెస్‌ల్లో బిజీగా ఉంటున్నారని ఇప్పటికే విమర్శలున్నాయి. చిట్టీలు నడపడం, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఆరితేరడంతోపాటు బిల్డర్ అవతారం ఎత్తారు. ఈక్రమంలోనే హన్మకొండ జిల్లాలోని ఓ ప్రభుత్వ టీచర్ ఏకంగా ఇసుక అక్రమ రవాణాలో మునిగి తేలుతున్నాడు. అంతేకాదు.. ఇసుక దందాలో మిగతా వ్యాపారులకు సైతం తానే నేతృత్వం వహిస్తున్నాడనే ఆరోపణలు వస్తున్నాయి. వ్యాపారం సాఫీగా సాగేందుకుగాను సంబంధిత అధికారులతో సార్ సెటిల్‌మెంట్లు చేస్తున్నట్లు సమాచారం. తన గ్రామంలో సమారు 25 ఇసుక తరలించే ట్రాక్టర్లు ఉండగా ఒక్కో ట్రాక్టర్ నుంచి పోలీసులకు నెలనెలా రూ.25 వేల వరకు మామూళ్ల రూపంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ముట్టజెప్పుతున్నట్లు తెలుస్తోంది. సొంత ట్రాక్టర్లతో భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం వేములపల్లి శివారు వాగు నుంచి యథేచ్ఛగా పగలు ఇసుకను తోడేస్తూ తన భూమిలోనే నిల్వ చేస్తూ.. రాత్రి వేళ కొనుగోలుదారులకు తరలిస్తున్నాడనే ఆరోపణలు వస్తున్నాయి. కుటుంబ సభ్యులతో ఈ దందా నడుపుతున్నట్లు సమాచారం. ఈ తతంగం అంతా తెలిసినప్పటికీ సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

**- సార్ ఇష్టారాజ్యం..**

భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామ శివారు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. పరిసర గ్రామాల నుంచి కొందరు వ్యాపారులు ట్రాక్టర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. పోలీసులు, తదితరులతో ముందే ఒప్పందం కుదుర్చుకొని రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా తమ, పొరుగు మండలాలకు ఇసుకను తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే.. ఈ దందాలో మొగుళ్లపల్లికి పొరుగున గల హన్మకొండ జిల్లా నడికూడ మండలానికి చెందిన ఓ గ్రామంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు కీలక పాత్ర పోషిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఒక్క గ్రామం నుంచే సుమారు లీజు ట్రాక్టర్లు సహా 25 ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తుండగా.. వీటిలో 2 ట్రాక్టర్లు సార్‌కు చెందినవి ఉన్నట్లు సమాచారం. కాగా.. అక్రమ వ్యాపారం సాఫీగా సాగేందుకు ఈ మొత్తం ట్రాక్టర్ల యజమానులకు సదరు ప్రభుత్వ టీచరే నేతృత్వం వహిస్తున్నట్లు సమాచారం. ఇసుకను తన సొంత భూమిలో పగలు డంప్ చేసి రాత్రి పరకాల, నడికూడ, కమలాపూర్ తదితర మండలాలకు తరలిస్తున్నాడనే ఆరోపణలు వస్తున్నాయి. పోలీసులు, ఇతర శాఖల అధికారులు అడ్డుకోకుండా ఒక్కో ట్రాక్టర్‌కు నెలకు సుమారు రూ.25 వేల వరకు మామూళ్ల రూపంలో ముట్టజెప్పుతున్నట్లు సమాచారం.

**- అక్రమ దందాపై నిఘా వర్గాల ఆరా**

రెండు రోజులుగా 'అక్షరదర్బార్' దినపత్రికలో ఇసుక దందాపై వస్తున్న కథనాలు సంచలనంగా మారాయి. పోలీస్, రెవెన్యూ శాఖల్లో కలకలం రేపుతున్నాయి. ఇసుక దందాపై ఎస్బీ, ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. స్థానిక పత్రికా విలేకరులకు ఫోన్లు చేసి సమాచారం సేకరిస్తూ ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తున్నట్లు తెలిసింది. అంతేకాకుండా వేములపల్లికి గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు ఈ ఇసుక దందాపై ఏసీబీ డీజీకి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## ప్రభుత్వ టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

**అక్షరదర్బార్, నిఘాటీం:**

మొగుళ్లపల్లి మండలంలో ఇసుక దందాను వెంటనే అరికట్టాలని వేములపల్లి రైతులు అధికారులను వేడుకుంటున్నారు. వేములపల్లి సమీప గ్రామానికి చెందిన ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు దాందాలో కీలక పాత్ర పోషిస్తున్నాడని మండిపడుతున్నారు. తన సొంత వ్యవసాయం పొలంలో డంపింగ్ స్పాట్ ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల కూలీలతో రాత్రింభవళ్లు ట్రాక్టర్ ద్వారా లోడింగ్ చేసి ఇతర జిల్లాలకు తరలిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. మీడియా ప్రతినిధులకు సమాచారం అందిస్తే నెలానెలా మామూలు ఇస్తూ వారిని కూడా మేనేజ్ చేస్తున్నారని వాపోతున్నారు. ఇప్పటికీ 50 ట్రిప్పుల ఇసుక స్టాక్ ఉంటుందని, మామూళ్ల మత్తులో జోగుతున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు ఈ దందాను పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో నుంచి ట్రాక్టర్లు లీజు తీసుకొని మండలంలో వ్యాపారం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పెట్టుబడి రూ.10,500 కోట్లు..

- హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఒప్పందం

అక్షరదర్బార్, హైదరాబాద్: జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి దాదాపు రూ.10,500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు త్రైపాక్షిక ఒప్పందం (ఎమ్ఓయూ) కుదుర్చుకున్నాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్ నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బజ్‌పాయ్, నెయిసా సీఈవో, ఎన్టీటీ గ్లోబల్ డేటా చైర్మన్ శరద్ సంఘీ ఈ ఒప్పందంలో పాల్గొన్నారు.

# టార్గెట్ కోడలు

- అత్త హత్య, నిందితుడి అరెస్టు
- వివరాలు వెల్లడించిన కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

అక్షరదర్బార్, కాటారం: భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ఆదివారంపేట గ్రామంలో జరిగిన వృద్ధురాలి హత్య కేసులో నిందితుడైన మొరలే శివ అలియాస్ శివాజీని అరెస్టు చేసినట్లు కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆదివారంపేట గ్రామంలో ఈనెల 12న వృద్ధురాలు ఒడేటి మల్లక్క (67) హత్య జరిగిందని చెప్పారు మృతురాలు కూతురు ముల్కల శ్రీదేవి ఫిర్యాదు మేరకు తాను, మహదేవపూర్, కాటారం సీఐలు రామచందర్ రావు, నాగార్జున రావు, సబ్ ఇన్ స్పెక్టర్లు ఎం అభినవ్, ఏ శ్రీనివాస్ సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలను సేకరించినట్లు తెలిపారు. క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ బ్యూరో, డాగ్ స్క్వాడ్ కూడా నేర స్థలాన్ని పరిశీలించి నేరానికి సంబంధించిన వస్తువులను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా శుక్రవారం నిందితుడు మొరలే శివ అలియాస్ శివాజీని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు వివరించారు. కొద్ది రోజుల క్రితం మృతురాలి కోడలు అయిన శ్రీలతతో నిందితుడికి పరిచయం అయిందని, వాళ్లు ఇద్దరు కలిసి సహజీవనం చేశారని తెలిపారు. తరువాత నిందితుడు శివ వేధింపులు భరించలేక శ్రీలత అతన్ని వదిలి కాటారం మండలం ఆదివారంపేటకు వచ్చిందని, నిందితుడు ఆదివారంపేటకి వచ్చి శ్రీలతను పలు మార్లు కలుద్దామని అడుగగా ఆమె నిరాకరించినదని డీఎస్పీ చెప్పారు. నిందితుడు కక్ష సాధింపు చర్యల్లో శ్రీలత అత్తని చంపితే ఆస్తి కోసమే శ్రీలత ఆమెను చంపిందని ఆ కేసు ఎలా అయిన శ్రీలత మీదకే వస్తుందని, ఆమెను ఏ రకంగా అయిన కేసులో ఇరికించి జైలుకి పంపాలనే ఉద్దేశ్యంతో 12న రాత్రి సుమారు 10:30 గంటలకు శివ అ నుకున్న ప్రకారమే మృతురాలి ఇంటికి వెళ్లి, ఆమె నిద్రపోతున్న సమ యంలో ఆమెను చంపాలని అక్కడ సెల్ఫ్‌లో ఉన్న గొడ్డలితో మాటువేసి ఆమె తలపై పలుమార్లు చనిపోయే వరకు కొట్టగా, మంచంలోనే రక్తం కారుతూ మృతురాలు చనిపోయిందని తెలిపారు. నిందితుడు ఘటనా స్థలం నుంచి గొడ్డలి అక్కడే పడేసి పారిపోయాడని, శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు కాటారంలోని పత్తి మిల్లు వద్ద శివను అదుపులోకి తీసుకుని విచారించి, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని రామ్మోహన్ రెడ్డి వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇండ్లపై అవగాహన సమావేశం

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల కేంద్రం రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అలాగే నిర్మాణము గురించి అవగాహన సమావేశం ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు మండల ప్రత్యేక అధికారి బి.నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపీడీఓ విమల తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ పాల్గొంటున్నట్లు తెలిపారు.

# డీజిల్ దొంగలు అరెస్ట్

అక్షర దర్బార్, పరకాల : పరకాల లోని హుజురాబాద్ రోడ్డులో ని హెచ్ పీ పెట్రోల్ బంకులో గత నెల 25న కారులో వచ్చి రెండు క్యాన్లలో డీజిల్ పోయించుకుని ఫోన్ పే చేస్తామంటూ డబ్బులు ఇవ్వకుండా పారిపోయిన నిందితులపై పరకాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. అలాగే రాయపర్తి, జఫర్ ఘడ్ పెట్రోల్ బంకుల్లో కూడా ఇలాగే డీజిల్ కొట్టించుకొని డబ్బులు ఇవ్వకుండా పారిపోయిన ఏనుగుల రంజిత్, రేవూరి నవీన్ రెడ్డి, కోడి రెక్క భరత్ చంద్రలను అరెస్టు చేసి వారి వద్ద నుండి కియా కారు, 4 సెల్ ఫోన్ లను, రూ.12,500 జప్తు చేయడం జరిగిందని పరకాల సీఐ క్రాంతి కుమార్ తెలిపారు.

# పరకాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు

## వీధుల్లో సిలువ యాత్ర

అక్షర దర్బార్, పరకాల : క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం) దివ్య కారుణ్య యేసు క్యాథలిక్ సంఘం ఫాదర్ బాలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుండి బస్టాండ్ నుండి ప్రధాన రహదారుల వెంట క్రిస్టియన్ సోదరులు ప్రార్థనలతో సిలువ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులు, మాజీ ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ. సంపత్ కుమార్, డా.మడికొండ. శ్రీను, క్రైస్తవ సోదర సోదరీమణులు, సంఘ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆఖరి గింజ వరకు కొంటాం..

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- నెక్కొండ, దుగ్గొండి మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



అక్షర దర్బార్/దుగ్గొండి/నెక్కొండ : ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఆపద రానివ్వమని రైతు పండించిన చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం దుగ్గొండి మండలం మందపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో నెక్కొండ మండలం గొట్లకొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, కలెక్టర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు అధికారులు, ప్రజా ప్రతినిధుల, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్లు, పాలయి శ్రీనివాస్,రావుల హరీష్ రెడ్డి మండల అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ప్రకాష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్ నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ దుడిమెట్ల కొమురయ్య నైజం నాయక్ , నెక్కొండ మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు,చల్ల శ్రీపాల్ రెడ్డి,చల్ల పాపిరెడ్డి, రెడ్లవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల రాజు ఆవుల చంద్రయ్య,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ దుదిమెట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదివాసీ సంఘం ఆవిర్భావ వేడుకలు



అక్షరదర్బార్, నూగూరు వెంకటాపురం: తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసి కుల పెద్ద వాసం లక్ష్మయ్య, మహిళా నాయకులు కొబ్బరికాయలు కొట్టగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పూనేం రామచంద్రరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులకు,ఆదివాసీ సంఘ కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివాసి సమస్యలపై ఆదివాసి యువత అలుపెరగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసి హక్కులు చట్టాల పరిరక్షణకు భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేసేందుకు కార్యకర్తలంతా సంసిద్ధులుగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పూనేం మునేశ్వరరావు, తాటి లక్ష్మణ్, పోడెం రాజేష్, ఇరప లక్ష్మి,సోలెం స్వరూప, పూనేం ఉషారాణి, తాటి సుశీల తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లో డ్రగ్స్ పట్టివేత

అక్షరదర్బార్, వరంగల్: లైసెన్సు లేకుండా స్టెరాయిడ్లను అమ్ముతున్నారనే సమాచారంతో పోలీసులు శుక్రవారం వరంగల్ డాక్టర్స్ కాలనీ-2, మంగలికుంట మార్కండేయకాలనీలో గల కందగట్ల శ్రావణ్ కుమార్ అలియాస్ కిరణ్ ఇంట్లో తనిఖీలు జరిపారు. కందగట్ల శ్రావణ్ కుమార్ అలియాస్ కిరణ్ ను అరెస్టు చేశారు. ఆయన ఇంట్లో ప్రమాదకరమైన స్టెరాయిడ్స్ టాబ్లెట్స్, ఇంజక్షన్లు స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ మీడియా సమావేశంలో వెల్లడించారు. గతంలో సదరు కిరణ్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ కోసమని కఠోర శ్రమ చేస్తున్న సమయంలో తొందరగా బాడీని శరీరకృతులను, కండరాలను పెంచుకోవాలని హనుమకొండ సుబేదారి ఏరియాలో గల జేడీ జిమ్ లో ట్రైనింగ్ తీసుకున్నట్లు ఏసీపీ చెప్పారు. ఆ సమయంలో ప్రశాంత్ అనే వ్యక్తితో కిరణ్ కు పరిచయం ఏర్పడిందని, స్టెరాయిడ్స్ తీసుకుంటే కండరాలు బాగా వస్తాయని ప్రశాంత్ చెప్పి లైసెన్స్ లేని స్టెరాయిడ్స్ ని కందగట్ల శ్రావణ్ కుమార్ కు కొన్ని ఇంజక్షన్లను అమ్మినట్లు తెలిపారు. అప్పటి నుంచి శ్రవణ్ కుమార్ ఇంజక్షన్ వేసుకుని జిమ్ చేస్తూ ఉండేవాడని, ఇలా గత ఐదేళ్ల నుంచి స్టెరాయిడ్స్ తీసుకుంటూ ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమ పద్ధతిలో వైజాగ్ కు చెందిన మణికంత, ఆనంద్ వద్ద ఈ ప్రమాదకరమైన స్టెరాయిడ్లను ఆన్లైన్ ద్వారా ఆర్డర్ చేసి శ్రవణ్ కుమార్ అమాయకులైన యువతను నమ్మిస్తున్నట్లు వివరించారు. శ్రావణ్ కుమార్ ఇంట్లో డ్రగ్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఏసీపీ నందిరాంనాయక్ చెప్పారు.




# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కృష్ణ సమైక్య సంఘం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారుల సహాయంతో ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు మాట్లాడుతూ రైతులు పొలాల నుండి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే సమయంలో ప్రభుత్వం సూచించే సూచన లు క్రమం తప్పకుండా పాటిం చి కొనుగోలు కేంద్రం నిర్వా హకులకు సహకరించాలని తేమశాతం లేకుండా ధాన్యాన్ని ఆరబెట్టి ప్యాడి క్లీనర్ ద్వారా ధాన్యాన్ని శుభ్రపరిచలని రైతులకు దాన్యం కొనుగోలు చేసిన వెంటనే ప్రభుత్వం తమ డబ్బులను ఖాతాలోకి వేస్తుందని అదేవిధంగా సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ను కూడా ప్రభుత్వం అందిస్తుందని ఇందిరమ్మ రాజ్యంలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని వానకాలం పంట కన్నా యాసంగి పంటలో వరిసాగు పెరి గిందని వరి ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరిగిన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల అధ్యక్షుడు దూదిపాల బు చ్చిరెడ్డి, వివో అధ్యక్షురాలు మంజుల, లక్ష్మి, రాజమ్మ, కౌసల్య, శిరీష, అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలకు తూట్లు

- అధికారుల చేతి వాటానికి ఏజెన్సీ చట్టాలు నిర్వీర్యం
- జీఎస్పీ ములుగు అధ్యక్షుడు పూనెం ప్రతాప్



అక్షరదర్బార్, నూగూరువెంకటాపురం: ఏజెన్సీ చట్టాల నిబంధనలకు విరుద్ధంగా మండలంలో రియల్ ఎస్టేట్ దందాలు పెచ్చుమీరుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మండిపడ్డారు. గొండ్వానా సంక్షేమ పరిషత్ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం చర్ల మండల జీఎస్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత వెంకటాపురం మండలంలో ఎల్టీఆర్ 1/70 చట్టాలకు వ్యతిరేకంగా గిరిజనేతరులు ప్రభుత్వ భూములను కోట్లాది రూపాయలతో కొనుగోలు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపార దందా సాగిస్తున్న తీరు చర్చనీయాంశమైందని అన్నారు. అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలపై ఎల్టీఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో త్వరలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు అధికారులను హెచ్చరించారు. సమావేశంలో ఇర్ప అరుణ్ కుమార్, కోరం బన్నీ, పూనెం రవి కిరణ్, ఇర్పా అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

- బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
- ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం
- ఎర్రవెల్లిలోని నివాసంలో సమీక్షా సమావేశం

అక్షరదర్బర్, వరంగల్: ఈనెల 27న ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతోపాటు పలువురు నాయకులతో అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. ఎర్రవెల్లిలోని నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ చైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.





# ఆదాయం కోసం ప్రాణాలతో చెలగాటం !



- ఆర్టీసీ అధికారుల అనాలోచిత నిర్ణయం
- పరకాల బస్టాండ్ ఆవరణలో నిర్మాణం వివాదాస్పదం
- బస్సులు ఎంట్రెన్స్ టర్నింగ్ వద్ద మిల్క్ పార్లల్ ఏర్పాటు
- తీవ్రంగా మండిపడుతున్న ప్రయాణికులు
- డేంజర్ జోన్‌లో అనుమతి ఎలా ఇస్తారని ఆగ్రహం
- మరోచోటకు మార్చాలంటూ డిమాండ్

అక్షరదర్బార్, పరకాల: ఆర్టీసీ అధికారుల అనాలోచిత నిర్ణయం ప్రయాణికుల పాలిట శాపంగా మారే ప్రమాదం నెలకొంది. హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న మిల్క్ పార్లల్ వివాదాస్పదమవుతోంది. బస్సులు లోనికి ప్రవేశించే టర్నింగ్ వద్ద డేంజర్ జోన్‌లో నిర్మాణం ఏర్పాటు చేయడం ఏంటని ప్రయాణికులు మండిపడుతున్నారు. ఇప్పటికే బస్టాండ్లన్నీ ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయి. చాలాచోట్ల వాటిని విస్తరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ స్థలంలేక కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ, పరక ాలలో ప్రయాణికులకు, ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఇంతే దుకాణం నిర్మించేందుకు మరో చోట స్థలం ఉంది. అయినప్పటికీ బస్సులు లోనికి ప్రవేశించే చోట, అది రోడ్డు అవతలి పక్కన ఏర్పాటు చేయడం వివాదానికి కారణవుతోంది. ప్రయాణికులు ఎవరైనా కొనుగోలు చేయాలంటే రోడ్డు క్రాస్ చేయాల్సిందే. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదాయం కోసం, అవగాహన లేమితో ఆర్టీసీ అధికారుల వ్యవహరిస్తున్నారని, కొత్త సమస్యను సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిల్క్ పార్లల్‌కు వ్తిర ేకం కాదని, ఆర్టీసీకి ఆదాయం కూడా అవసరమే, కానీ ప్రయాణికులు, ఇతరులకు ఇబ్బంది కలగకుండా బస్టాండ్ ఆవరణలోనే ఇప్పటికైనా మరోచోటకు మార్చాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకే..

ప్రభుత్వ ఆదేశాల మేరకు పరకాల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో విజయ మిల్క్ పార్లర్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇచ్చాం. అధికారుల పర్యవేక్షణలో ప్రయాణికులతోపాటు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించారని పరకాల బస్ డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు.

# చలో వరంగల్ సభను విజయవంతం చేయండి




అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణ మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డులో శుక్రవారం రోజు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీన జరగబోయే భారత రాష్ట్ర సమితి 25వ రజతోత్సవ సభ చలో వరంగల్ వాల్ పోస్టర్లు అతికించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ముఫీనా ఫాతిమా హమీద్, బిఆర్ఎస్ పార్టీ 1 వార్డు అధ్యక్షులు ఒంటేరు శరత్ బాబు, బొచ్చు సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా..

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



అక్షర దర్బార్, పరకాల : బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. శుక్రవారం నడికూడ మండల కేంద్రంలో ఇటీవలే మృతి చెందిన వాంకే రాజేశ్వరరావు, దుప్పటి శ్రీదేవి కుటుంబాలను, చౌటుపర్తి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు గోగుల రాజిరెడ్డి తల్లి లచ్చుమ్మ ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మద్యం మత్తులో హల్చల్

### బ్లేడుతో పోలీసులపై దాడికి యత్నం

### వరంగల్ ఎంజీఎంలో ఘటన




అక్షరదర్బార్, వరంగల్: మద్యం మత్తులో ఓ వ్యక్తి పోలీసులను ముప్పుతిప్పలు పెట్టారు. మట్టెవాడ పోలీసు స్టేషన్ ముందు బ్లేడుతో గొంతు కోసుకున్నాడు తడక ఎల్లయ్య అలియాస్ రాజు అలియాస్ చిరంజీవి. 14 దొంగతనాలు చేసి కేసుల పాలై గతంలో జైలు శిక్ష అనుభవించాడు. తాగిన మత్తులో తరుచూ జనాలను భయభ్రాంతులను చేస్తూ వారి నుండి డబ్బులు అడగడం, ఇవ్వకపోతే గొంతు, చేతులు కోసుకుంటాను అంటూ బెదిరింపులకు పాల్పడడం పరిపాటి. ఇతనికి హెచ్ఐవి కూడా ఉన్నట్లు సమాచారం. ఈరోజు గడ్డం గీసుకునే సమయంలో గొంతుపై గాయం చేసుకున్నాడు. హల్చల్ సృష్టిస్తూ ఎంజీఎంలో ఓపీ తీసుకొని ట్రీట్మెంట్‌కు వచ్చాడు. వైద్యానికి సహకరించకుండా డాక్టర్లను దుర్భాషలాడుతూ పోలీసులపై కూడా నానా ఇబ్బందులకు గురి చేశాడు. పోలీసులపై కూడా దౌర్జన్యం చేసి బ్లేడుతో కోయడానికి ప్రయత్నించాడు. చివరికి చికిత్స చేయించి పంపారు.

# పోగొట్టుకున్న మొబైల్స్ బాధితులకు అందజేత

### సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ల ఆచూకీ లభ్యం




అక్షర దర్బార్ చిట్యాల : గతంలో పోగొట్టుకున్న రెండు సెల్ ఫోన్లను తిరిగి శుక్రవారం బాధితులకు చిట్యాల పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రవణ్ కుమార్, సీఐ మల్లేష్ అందజేశారు. జూకల్ గ్రామానికి చెందిన సిరిగిరి రవీందర్ తను 2 నెలల క్రితం తన సెల్ ఫోన్ ని పోగొట్టుకోగా చిట్యాల మండలం వెంకట్రావుపల్లికి చెందిన ఉప్పుల రాజేందర్ నెల క్రితం తన ఫోన్ ని పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. CEIR పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను గుర్తించి శుక్రవారం బాధితులకు అందించారు.